క్లుప్తంగా

బ్లడ్ గ్రూపులపై అవగాహన

పెర్కిట్: ఆలూర్ మండలం మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మానవ రక్తంలోని నమూనాలపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కుంట శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉమేందర్, శ్రీనివాస్, టి నరేంద్ర రావు, టి సాగర్, సి జ్యోతి, ప్రమీల రాణి, ఎం సుజాత, కె ప్రభాకర్, రాజేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందువులపై దాడులు ఆపాలి



ఆర్మూర్‌టౌన్: బంగ్లాదేశ్‌లో హిందువుల దుకాణాలపై, ఇండ్లపై చేస్తున్న దాడులను ఆపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు బంగ్లాదేశ్ జాతీయ జెండాను గురువారం దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు జీవీ నర్సింహారెడ్డి, యమాద్రిభాస్కర్, ద్యాగ ఉదయ్, కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, మందుల బాలు, ఆకుల శీను, పులి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి మండపానికి విరాళం



నందిపేట్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న దుర్గాదేవి మండప నిర్మాణానికి ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ. 51 వేల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ నందిపేట మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ దుర్గాదేవి కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జోర్‌పూర్ రాము, మంతెన శీను, నాగచిన్నయ్య, మచ్చర్ల సతీశ్, నరేశ్, బందం సన్నీ, సుంకరిసుమన్, దీపక్, సందీప్, మంతెన చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నందిపేటకు అదనంగా రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు

నందిపేట్: ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు నిజామాబాద్ నుంచి నందిపేటకు రెండు అదనంగా ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించారు. ఈ సందర్భంగా బస్సులకు నందిపేట వాసులు మంద మహిపాల్, ఇసూబ్, మేరశ్రీను, మన్నె సాగర్, ఎడ్డిగారి నిఖిల్, ప్రవీణ్ స్వాగతం పలికారు.

సీఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి



వర్ని: ప్రభుత్వం జీపీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని జీపీ కార్మికులు కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఒక రోజు సమ్మెలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. యూనియన్ మండల కోకన్వీనర్ సాయిలు, మారయ్య, లింగయ్య, గంగారాం, లింగవ్వ, హనుమాండ్లు, సాయవ్వ పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మరణం పార్టీకి తీరని లోటు



ఆర్మూర్/వర్ని/బోధన్: సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మరణం సీపీఎం పార్టీకి తీరని లోటని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శాస్త్రీనగర్ కాలనీలో ఉన్న సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కుతాడి ఎల్లయ్య, బి రవి, లాల్యానాయక్, నవీద్ బాయ్, కుల్దీప్ శర్మ, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వర్ని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సాయిబాబా, భూమయ్య, సాయిలు, లింగయ్య, మారయ్య, గంగారాం, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు. బోధన్ పట్టణ కేంద్రంలోని రాకాసీపేటలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత బుద్ధదేవ్ భట్టాచార్య చిత్ర పటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకుడు గంగాధర్ అప్ప, ప్రతినిధులు శంకర్‌గౌడ్, గోపి, ఎల్లప్ప, బసంతి పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ అందజేత

ఆర్మూర్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో సౌండ్ సిస్టమ్‌ను గురువారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్, నారాయణ గౌడ్, గంగారెడ్డి, అంబల్ల తిరుపతి, ద్యాగ ఉదయ్, శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ నుస్రత్ జహాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఎస్సారెస్పీ కార్యాలయం

- మరమ్మతులకు నోచుకోని పరిస్థితి
- జంకుతున్న అధికారులు





బాల్కొండ: మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. ప్రాజెక్ట్ నిర్మాణ శంకుస్థాపనకంటే ముందే ఈ కార్యాలయ నిర్మాణానికి అప్పటి అధికారులు శంకుస్థాపన చేశారు. నాటి నుంచి ఎస్సారెస్పీ డివిజన్ల అధికారులకు నిలయంగా ఉన్న కార్యాలయం ప్రస్తుతం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో నెలకొంది. ప్రాజెక్ట్ నుంచి అనేక డివిజన్లు తరలిపోయాయి. ప్రస్తుతం పోచంపాడ్ డివిజన్-1 కార్యాలయం కొనసాగుతోంది. ఇందులో ఎస్ఈ, ఈఈ, డిప్యూటీఈఈలతో పాటు కార్యాలయ విభాగం అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో భవనం ఊరుస్తోంది. అంతే కాకుండా భవనం పెచ్చులూడుతోంది. కార్యాలయం మరమ్మతులకు నోచుకోక పోవడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన మొక్కలు..

ప్రాజెక్ట్ కార్యాలయ గోడలపై రాగి మొక్కలు పెరిగి పెద్దగా అయ్యాయి. కనీసం వాటిని తొలగించక పోవడంతో అవి మరింత పెద్దగా మారి గోడలు కూలిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా కార్యాలయ తలుపులు తుప్పు పట్టాయి. ప్రాజెక్ట్‌ను కంటికి రెప్పల కాపాడే అధికారుల కార్యాలయం నేల మట్టం కాక ముందే చర్యలు చేపట్టాలని అధికారులు, ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన



పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

రుద్రూర్/ వర్ని: రుద్రూరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు గురువారం రుద్రూర్, వర్ని, మోస్రా మండలాల్లో పర్యటించారు. అంబం(ఆర్), శ్రీనగర్, వర్ని, మోస్రా, నెహ్రూనగర్ శివారుల్లోని పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. వరిలో ప్రధానంగా బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, ఆకు నల్లి పురుగును గమనించినట్లు పేర్కొన్నారు. చీడపీడలకు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో రైతులకు సూచించారు. తెగులు సోకిన పొలం నుంచి నీటిని పక్క పొలంలోకి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. క్షేత్రస్థాయి సందర్శనలో శాస్త్రవేత్తలు డాక్టర్ కృష్ణ చైతన్య, దినేశ్, రవీందర్, సౌందర్య, మేఘాలత, దివ్య, రైతులు సీతారామరాజు, కృష్ణ రామరాజు, గోవిందు, సాయిలు, గంగరాజు, కృపారావు పాల్గొన్నారు.

ఎంపీ చిత్రపటానికి పాలాభిషేకం



మాక్లూర్: పార్లమెంట్‌లో సేవాలాల్ విగ్రహ ఏర్పాటు ప్రస్తావన తెచ్చిన విషయాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో స్థానిక గిరిజనులు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రామావత్ సురేష్, నాయకులు నారాయణ, నగేశ్, దేదావత్ రమేశ్, రాథోడ్ రాజశేఖర్, అశోక్‌నాయక్, దినేశ్, రామావత్ సరోజ, వినోద్, మహేశ్, కల్యాణ్, రవి పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి..



వేల్పూర్/ రుద్రూర్: ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు వెలువడించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వేల్పూర్ మండలం రామన్నపేటలో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పొతంగల్ మండలం సోంపూర్‌లో ఎంఆర్‌పీఎస్ నాయకులు మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

పెర్కిట్: ఆర్మూర్ మండలం కోమన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ వంశీకృష్ణ గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కవిత, ఉపాధ్యాయులు చిన్నయ్య, జీపీ కార్యదర్శి నవీన్, ఆశా వర్కర్ శ్యామల, కారోబార్ నవీన్, అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జహీరాబాద్ ఎంపీ జన్మదిన వేడుకలు



రుద్రూర్/ వర్ని: రుద్రూర్ మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూర్ చంద్రశేఖర్, గౌస్, నిస్సార్, వడ్ల నరేశ్, పార్వతి ప్రవీణ్, దువ్వ రవి, రాజవరప్రసాద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు చందూరు, వర్ని, మోస్రా మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు కేకులు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మోస్రా మండలం చింతకుంట అనాథ వృద్ధాశ్రమంలో నాయకులు పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు.

సమస్యలను పరిష్కరించాలి

బాల్కొండ: మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాల కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు ఎంపీడీవోకు గురువారం వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీ, విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

ఆర్మూర్‌టౌన్: తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత అన్నారు. పట్టణంలోని రెండో వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు షకీల్, చక్రదర్, అంగన్‌వాడీ టీచర్ శోభ, నాయకులు ఖాందేశ్ సత్యం, ఖాందేశ్ నాగలత, సరిత, మమత, జరీనా, కవిత, మాధురి, శ్రీలత, గంగా భవాని, నవనీత తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

భీమ్‌గల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్, కార్మికులు మున్సిపల్ కమిషనర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్లను బాగు చేయించండి

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని 2, 3వ వార్డుల్లో ఉన్న రోడ్లను బాగు చేయించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు కాలనీవాసులు గురువారం వినతి పత్రం అందజేశారు. గుంతలలో నిండిన రోడ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.

తహసీల్దార్‌పై ఫిర్యాదు

నవీపేట: నవీపేట తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని యంచ గ్రామస్తులు కలెక్టర్‌తో పాటు ఆర్డీవో రాజేంద్రకుమార్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. యంచ శివారులో 20 ఏళ్ల క్రితం నిర్మించిన డీప్లోరైడ్ ప్రాజెక్ట్‌కు భూసేకరణ చేశారని పేర్కొన్నారు. అవసరమైన భూములను కొనుగోలు చేసిన ప్రభుత్వం ప్రాజెక్ట్‌ను నిర్మించిందన్నారు. ఇంకా కొద్దిగా మిగులు భూమి ఉండగా మాజీ సర్పంచ్ కొట్టాల లహరిప్రవీణ్ దంపతులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై ఈనెల 7న తహసీల్దార్‌ను ప్రశ్నించగా ఆన్‌లైన్ రికార్డుల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేశామన్నారు. కానీ ఆన్‌లైన్‌లో ఎలాంటి పహణీలు, రికార్డులు లేవని పేర్కొన్నారు. తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ధర్మాజీ, విజయ్‌కుమార్, చందర్ లక్ష్మన్, సాయిలు, బాబు రావు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ బదిలీ

మాక్లూర్: మండల తహసీల్దార్ మహ్మద్ షబ్బీర్ బదిలీపై భీమ్‌గల్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో జగిత్యాల నుంచి శేఖర్ గురువారం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.


నేడు ఆవు పాల పంపిణీ

రుద్రూర్: నాగుల పంచమి సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆవుపాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు భజరంగ్ దళ్ ప్రముఖ్ పార్వతి మురళి గురువారం తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్: నాగుల పంచమి సందర్భంగా పట్టణ ప్రజలకు ఆవుపాలను పంపిణీ చేయనున్నట్లు ఖాందేశ్ గంగుబాయి తెలిపారు. గత 30 ఏళ్లుగా భక్తులకు పంచమి రోజున ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగ విరుద్ధం



బోధన్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ, ఎస్టీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి పరిమి కోటేశ్వర్‌రావు అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య నేతృత్వంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ తీర్పుపై త్వరలోనే 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనంలో రివ్యూ పిటిషన్ వేస్తామని వారు వెల్లడించారు.

ఢిల్లీలో ధర్నాకు మద్దతు

డొంకేశ్వర్: మత్స్యకారుల సంక్షేమానికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆలిండియా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన ధర్నాకు జిల్లా నుంచి కాంగ్రెస్ ఫిషరీష్ చైర్మన్ బోర్గం శ్రీనివాస్ మద్దతు తెలిపారు. మత్స్యకారులపై కేంద్ర వివక్ష చూపుతుందని ఆయన విమర్శించారు. ఇందులో బాడ్సి మాజీ ఎంపీటీసీ రమేశ్, తదితరులు ఉన్నారు.

గోసంగిలను ఎస్సీ ఏ గ్రూప్‌లో చేర్చాలి

బోధన్: గోసంగిలను ఎస్సీ ఏ గ్రూప్‌లో చేర్చాలని బోధన్‌కు చెందిన గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేశ్ కోరారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అధ్యక్షతన ఎస్సీ ఉపకులాల ప్రతినిధులతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ 57 ఉపకులాల స్థితిగతులను తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దళిత బంధు పథకం తరహాలో ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి గోసంగి, ఇతర ఉపకులాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా గోసంగి సంఘం ప్రతినిధులు నీరగొండ బుచ్చన్న, ఈర్నాల లక్ష్మణ్, రాసరి పెంటన్న, పరశురాం, కల్లెం సత్యం తదితరులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.

రైల్వే లైన్‌ను నిర్మించొద్దు




బాల్కొండ: కామారెడ్డి-ఆదిలాబాద్ రైల్వేలైన్‌ను నిర్మించొద్దని కోరుతూ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై భూములు కోల్పోతున్న రైతులు గురువారం ధర్నా నిర్వహించారు. రైల్వేలైన్ నిర్మాణంతో విలువైన భూములు కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయమే నమ్ముకుని బతుకుతున్న తమకు భూములు లేకుండా పోతున్నాయన్నారు. రైల్వేలైన్‌ను తమ గ్రామాల మీదుగా నిర్మించ వద్దని డిమాండ్ చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న ఎస్సై యాసర్ అరాఫత్ అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడి విరమింపజేశారు. ఏఎస్సైశంకర్, సిబ్బంది ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, నాయకులు తిప్పిరెడ్డి శ్రీను, కొమ్ముల రవీందర్‌రెడ్డి, బుచ్చిమల్లయ్య, చింతకుంట శ్రీను, ప్రదీప్, రఫీ తదితరులు ఉన్నారు.

సీఎం అమెరికా పర్యటనలో సునీల్‌రెడ్డి



కమ్మర్‌పల్లి: తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబును కలిసినట్లు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి తెలిపారు. వాషింగ్టన్‌లో పలు కంపెనీల ప్రముఖులతో నిర్వహించిన భేటీలో సీఎంతోపాటు తాను పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

కల్లుగీత కార్మికులకు లైసెన్స్‌లు మంజూరు చేయాలి



బోధన్‌టౌన్: కల్లుగీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ నిబంధనలు సడలించి టీఎఫ్‌టీ లైసెన్సులు మంజూరు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వినర్ పి గంగాధర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవింద్ర భారతిలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. గీత కార్మికులపై, సొసైటీలపై అక్రమ దాడులు, వేదింపులను పెరిగాయని వాటిని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

బోధన్‌రూరల్: సాలూర, బోధన్ మండలాల్లోని గ్రామాల్లో అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక టిప్పర్లను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ గురువారం తెలిపారు. సాలూర శివారులో 2, బోధన్ మండలం కల్దుర్కి శివారులో 2 ఇసుక టిప్పర్లను పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తనిఖీల్లో తహసీల్దార్ విఠల్, సిబ్బంది పాల్గొన్నారు.



పచ్చలనడ్కుడలో మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి



శక్కర్‌నగర్‌లో పనులను పరిశీలిస్తున్న అన్నపూర్ణ

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



ఆర్మూర్‌లో నీటిలో గంబుజియా చేపలను వదులుతున్న అధికారులు



మామిడిపల్లి 24వ వార్డులో..

- రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ అన్వేష్‌రెడ్డి
- గ్రామాల్లో కొనసాగుతున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం'

వేల్పూర్/ బోధన్‌టౌన్/ ఆర్మూర్‌టౌన్/ పెర్కిట్/ నందిపేట్/ రెంజల్/ కమ్మర్‌పల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ అన్వేష్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో గురువారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. రాష్ట్రాన్ని పచ్చదనంతో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, ఎంపీడీవో బాలకిషన్, ఈజీఎస్ ఏపీవో అశోక్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, సుఖేష్, స్వరూప, ఐకేపీ సీసీ వరలక్ష్మి, జీపీ కార్యదర్శి నవనీత తదితరులు పాల్గొన్నారు. వేల్పూర్, కుకునూర్, అంక్సాపూర్, పడగల్, మోతె, లక్కోర గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. పారిశుధ్యంపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ జిల్లా ప్రత్యేక అధికారి అన్నపూర్ణ అన్నారు. బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలో పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించి పనుల వివరాలను కమిషనర్ వెంకట నారాయణను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట శానిటరి ఇన్‌స్పెక్టర్ జయరాజ్, సిబ్బంది ఉన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో నిలువ ఉన్న నీటిలో గంబుజియ చేపలను అధికారులు వదిలారు. మామిడిపల్లి 24వ వార్డులో మున్సిపల్ అధికారులు దోమల నివారణకు ఆయిల్ బాల్స్‌ను నీరు నిలువ ఉన్న ప్రదేశాల్లో వదిలారు. కౌన్సిలర్ ఆకుల రాము, శానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్, సిబ్బంది పూర్ణమౌళి, దత్తా రెడ్డి, మహేశ్, బాబురావు ఉన్నారు. నందిపేటలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు శౌరిబాబు, నర్సయ్య, ఫిరోజ్ హైదర్, బద్దం సాయరెడ్డి, దేవన్న, జనార్దన్, వి సురేష్, మంద మహిపాల్, రాజన్న పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని నీలా, కూనేపల్లి, పేపర్‌మిల్, కందకుర్తి గ్రామాల్లో అధికారులు ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను శుభ్రం చేయించారు. ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఈఈ మున్నీనాయక్, కార్యదర్శులు సాయి, సతీశ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కమ్మర్‌పల్లి మండలంలో అధికారులు ఇంటింటా జ్వర సర్వే కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఎంపీవో సదాశివ్ పాల్గొన్నారు.



కుకునూర్‌లో మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు



నందిపేటలో లయన్స్ క్లబ్ సభ్యులు



నీలా హైస్కూల్‌లో అధికారులు



కమ్మర్‌పల్లిలో సర్వే చేస్తున్న సిబ్బంది

ఘనంగా వరల్డ్ అబాకస్ డే



నందిపేటలో అబాకస్ సిస్టంను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో..

ఆర్మూర్‌టౌన్/ నందిపేట్: ఆర్మూర్ పట్టణంలోని జెంటిల్ కిడ్స్‌ప్లే స్కూల్‌లో గురువారం వరల్డ్ అబాకస్ డేను ఘనంగా నిర్వహించారు. అబాకస్‌ను ఎలా ఉపయోగించుకోవాలో పాఠశాల కరెస్పాండెంట్ ప్రకాశ్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలోని నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అబాకస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అబాకస్‌ను ఎలా ఉపయోగించుకోవాలి, దానివల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవికిరణ్, అఖిల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నూతన కార్యవర్గం..

నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఆర్మూర్ ఆర్టీసీ డిపో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం రీజినల్ కమిటీ సమక్షంలో గురువారం ఎన్నికైంది. చైర్మన్‌గా ఆర్ పోచయ్య, అధ్యక్షుడిగా టీపీ రావు, కార్యదర్శిగా రవికుమార్, గ్యారజ్ సెక్రెటరిగా దేవన్న, క్యాషియర్‌గా ఎస్ఎస్ రావు, మహిళా కార్యదర్శిగా డి సుజాత ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రీజినల్ కమిటీ సెక్రెటరి భూమయ్య, దత్తాద్రి, కె గోపాల్, పి జయరాజ్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

- స్క్రీన్-1 – రాయన్ (తెలుగు) – 12.15, 7.10; కల్కి 2898 ఏడీ (తెలుగు) – 3.25, 10.20
- స్క్రీన్-2 – డెడ్‌పూల్ 3డీ (తెలుగు) – 10.00, 4.00, 10.00, బడ్డీ (తెలుగు) 1.00, 7.00
- స్క్రీన్-3 – యావరేజ్ స్టూడెంట్ నాని (తెలుగు) – 1.45, -తిరగబడర సామీ (తెలుగు) 7.20,- రాయన్ (తెలుగు) 10.30
- స్క్రీన్-4 – శివం భజే (తెలుగు) – 11.00, 1.45 7.35, 10.20, ఉషా పరిణయం (తెలుగు) 4.30